# పార్లమెంట్ ఎన్నికలు ముగిసేంత వరకు ప్రజావాణి రద్దు

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.శశాంక**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్,మార్చి 17 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజవాణి కార్యక్రమాన్ని పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు రద్దు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాస్తవానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల కోడ్ గత ఫిబ్రవరి తేది నుండి అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడిందబవ గుర్తుచేశారు. ప్రస్తుతం తాజాగా లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన దృష్ట్యా పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమం ఉండదని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రజావాణి తిరిగి యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గయనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.




# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**శామీర్‌పేట, మార్చి 17, ప్రభాతవార్త**

శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ బ్రిడ్జి సమీపంలోని సోనీ దాబా దగ్గరలో ఆదివారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఆదివారం తెల్లవారు జామున హైదరాబాద్ నుంచి కరీంనగర్ వైపునకు వెళ్లె రోడ్డున శామీర్‌పేట చెరువుకట్ట బ్రిడ్జి చేరువలోని సోనీ దాబా దగ్గర గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో రోడ్డున ఓ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తెల్లవారు జామున సుమారు 4గంటల సమయంలో ఈ సంఘటన జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతిచెందిన వ్యక్తి వివరాలు తెలిస్తే శామీర్‌పేట పోలీసులకు సెల్‌నెంబర్లు 9490617142, 9490617231, 8712663264లకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ పర్యవేక్షణలో శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


అఖిల నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

# ఎన్నికల నియమావళిపై అవగాహన అవసరం

**అఖిలపక్ష నాయకుల సమావేశంలో అడిషనల్ కలెక్టర్**

**కొడంగల్,మార్చి 17ప్రభాతవార్త** ఎన్నికల ప్రవర్తనా నియమావళి,నామినేషన్‌ల దాఖలు,పోలింగ్ ప్రక్రియ తదితర అంశాలపై రాజకీయ నాయకులు సంపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్,ఆర్‌ఓ లింగ్యానాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు.ఎన్నికల నియమావళిని ప్రతి రాజకీయ పార్టీ నాయకులు తూచా తప్పకుండా పాటించాలని,ఎన్నికల కమీషన్ నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు.సమావేశంలో తహశీల్దార్‌లు విజయ్‌కుమార్,మహేష్‌గౌడ్,డీటీలు సురేష్‌లతో పాటు ఆయా పార్టీల నాయకులు కృష్ణంరాజు, ఆర్.మోహన్‌రావు, ఎస్పీ.గుల్షన్,రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**ఓటరుగా నమోదు చేసుకోవాలి: తహశీల్దార్**

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఎన్నికల కమీషన్ ఏప్రిల్ 15 వరకు అవకాశం కల్పించిందని తహశీల్దార్ విజయ్‌కుమార్ తెలిపారు.ఓటరు జాబితాలో ఓటు ఉందో లేదో పరిశీలించుకోవాలని సూచించారు.కొత్తగా నమోదు చేసుకునే వారు ఫారం-8 ధరఖాస్తును ఆన్‌లైన్ లేదా బీఎల్‌ఓలకు సమర్పించాలని అన్నారు.అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కాగా ధరణి పోర్టల్‌లో సవరణల కోసం ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌కు ఎన్నికల కమీషన్ బ్రేకుల వేసిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా గ్రామసభల ద్వారా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్‌ను నిలిపివేయాలంటూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు.మళ్ళీ ఆదేశాలు వచ్చేంత వరకు ధరణి స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# కస్తూర్‌పల్లిలో అంతరాష్ట్ర పోలీస్ చెక్‌పోస్టు ఏర్పాటు


కస్తూర్‌పల్లిలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్టు

**కొడంగల్,మార్చి 17ప్రభాతవార్త** పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా తెలంగాణా,కర్నాటక రాష్ట్రాల సరిహద్దులోని కస్తూర్‌పల్లి గ్రామ సమీపంలో అంతరాష్ట్ర చెక్‌పోస్టును ఏర్పాటు చేసినట్లు ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతు ఎన్నికల కమీషన్ నిబంధనలకు అనుగణంగా జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర సరిహద్దులోని కస్తూర్‌పల్లి గ్రామంలో ప్రత్యేక పోలీసు బలగాలతో చెక్‌పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కర్నాటక రాష్ట్రం నుంచి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనికీలు చేయడం జరుగుతుందన్నారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇకపై ఎవరైనా రూ.50 వేలకు మించి తరలించరాదని పేర్కొన్నారు. అత్యవసరంగా రూ.50వేలకు పైగా డబ్బులను తరలిస్తుంటే అందుకు సరైన ఆధారాలను చూపాల్సి ఉంటుందన్నారు.

# వన్యప్రాణుల దాహం తీర్చేందుకే సాసర్ పిట్స్ ఏర్పాట్లు

**ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ భాగ్యమ్మ**

**పెద్దేముల్, మార్చి 17, ప్రబాతవార్త:** వేసవికాలం దృష్టా అటవీ ప్రాంతంలో ఉన్న వన్యప్రాణుల సంరక్షణలో బాగంగా వాటి దాహార్తిని తీర్చేందుకేసాసర్ పిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎఫ్ఎస్‌ఓ బాగ్యమ్మ అన్నారు. ఆదివారం నాగులపల్లి రిజర్వ్ ప్రాజెక్టులో తట్టెపల్లి సెక్షన్‌లో మూడు సాసర్‌పిట్లను ఏర్పాటు చేసి వాటిని నీటితో నింపారు. ఈ సందర్భంగా ఎఫ్ఎస్‌ఓ బాగ్యమ్మ మాట్లాడుతు డిఎఫ్‌ఓ, ఎఫ్‌ఆర్‌ఓ ఆదేశాల మేరకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని వన్యప్రాణుల దప్పికలు తీర్చేందుకే సాసర్ పిట్స్‌ను ఏర్పాటు చేసి రెండు రోజులకొకసారి అందులో నీటిని నింపడం జరుగుతందనిఅన్నారు. ఈ నెల నుంచి జూన్ నెల వరకు రెండు రోజులకు ఒకసారి సాసర్ పిట్లను నీటితో నింపి వణ్యప్రాణుల దాహం తీరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పారెస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అటవీ ప్రాంతంలో సాసర్ పిట్‌ను ఏర్పాటు చేసిన దృశ్యం

# పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్‌గా మాజీ ఎమ్మెల్యే గురునాధ్‌రెడ్డి

**కాంగ్రెస్ హయాంలో సముచిత స్థానం**

**కొడంగల్,మార్చి 17ప్రభాతవార్త** తెలంగాణా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్‌గా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాధ్‌రెడ్డి నియామకం పట్ల నియోజకవర్గంలో హర్షాతిరరేకాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడ్డాక పెద్ద మొత్తంలో 37 కార్పోరేషన్‌లకు చైర్మెన్‌లను నియమిస్తు ఈ నెల 14న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్‌గా గురునాధ్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలియడంతో ఆదివారం నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు,గురునాధ్‌రెడ్డి అభిమానులు ఆయనకు శాలువాలు,పూలమాలలతో సన్మానిస్తు స్వీట్లు పంచుకున్నారు.కాగా 5 సార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించిన గురునాథ్‌రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలోనే సీనియర్ నాయకులుగా కొనసాగుతున్నారు.2014 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే రాష్ట్ర స్థాయి పదవితో అప ్రగిస్తామని అప ్రట్లో ఆ పార్టీ


సీఎం రేవంత్‌రెడ్డికి పూలబోకె అందిస్తున్న పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి

అధి నేత కేసీఆర్ హామీ మేరకు బీఆర్ఎస్ గెలుపుకు కృషి చేసిన అనంతరం గురునాథ్‌రెడ్డికి మొండి చేయి చూ పింది. అంతేగాక కనీసం ఉమ్మడి పాలమూరు జిల్లా కోపరేటివ్ చైర్మన్ పదవిని ఆశించిన గురునాథ్‌రెడ్డిని పట్టించుకోక పోవడంతో అధిష్టానంపై ఆయన అసం తృప్తిని వ్యక్తం చేస్తు అప్పట్లోనే హస్నాబాద్ పీఏసీఎస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. అదే సమయంలో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి గురునాథ్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి 2023 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రస్థాయి కార్పోరేషన్ పదవితో పాటు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని హామీ మేరకు ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి విజయంలో గురునాథ్‌రెడ్డి కీలక పాత్ర పోషించారు. గత కాంగ్రేస్ ప్రభు త్వంలో ఓ సారి వేర్‌హౌసింగ్ కార్పోరేషన్ చేర్మెన్‌గా కొనసాగిన గురునాథ్‌రెడ్డికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వంలో సముచిత స్థానం లభించిందని గురునాథ్‌రెడ్డి అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా తెలంగాణా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చేర్మెన్‌గా గురు నాథ్‌రెడ్డి నియామకం పట్ల కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఉషారాజేందర్, కొడంగల్,కోస్గి పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,భీంరెడ్డి, కోస్గి మున్సిపల్ చైర్మ న్ హరిఅన్నపూర్ణ,తాజా మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి,శంకర్‌నాయక్,గోడల రాంరెడ్డి, మునీర్,కేవీ. రాజేందర్, మురారి వశిష్ట,లోకూర్తి జయ తీర్థాచారీ, ఎండీ యూసుఫ్,ఎస్ఎం. గౌసన్,అసీఫ్‌ఖాన్, దాము, కృష్ణంరాజు తదితరులు హర్షం వ్యక్తం చేస్తు సీఎం రేవంత్‌రెడ్డికి దన్యవాదాలు తెలిపారు.

# మండలంలో రెచ్చిపోతున్న కలప స్మగ్లర్లు

**రొంపల్లిలో టేకు చెట్టు కోసుకెళ్లిన దొంగలు**

**రెవెన్యూ, అటవీ శాఖాధికారులపై రైతుల అసహనం**


టేకు చెట్టు కోసుకెళ్లిన దొంగలు

**బంట్వారం, మార్చి 17 (ప్రభాతవార్త ) :** రోజు రోజుకు మండలంలో కలప స్మగ్లర్లు, కలప వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఎక్కడ పచ్చని చెట్లు కనిపించిన వాటిని ఎప్పుడు నరికి తరలిద్దాం అనే విదంగా వారి ఆగడాలు పెరిగిపోతున్నాయి. కలప వ్యాపారులు ఎక్కడో ఉన్న చెట్లకు అ ామతులు తీసుకున్నామని చెప్పి తమ ఇష్టం ఉన్నవాటిని నరికి లారీలలో సుదూర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. వ్యాపారులు ఇలా అయితే, ఇక కలప దొంగలు ఏకంగా పొలం గట్లపై ఉన్న టేకు, గందం చెట్లు నరికి తరలించుకుపోతున్నారు. ఇందుకు తాజా ఉదాహరణ వారం రోజుల క్రితమే మండల పరిధిలోని రొంపల్లి గ్రామానికి చెందిన కిషన్‌రావు పొలం వద్ద ఉన్న 20 యేండ్ల వయస్సు గల టేకు చెట్టు రంపంతో కోసి, దొంగలించారు. ఈ విషయమై సదరు రైతు బంట్వారం పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇదే తరహాలో మండల పరిధిలోని తొరుమామిడి, బొపునారం, యాచారం తదితర గ్రామాల్లో వేప, పపిరిగిన్నె, టేకు, గంధం చెట్లు సైతం స్మగ్లర్లు పొలం గట్ల వద్ద ఉన్న చెట్లు దొంగలిస్తూనే ఉన్నారు. ఇంత జరిగిన సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే మండలంలో అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ ఒకరు, మూడు బీట్‌లలో అధికారులు ఉన్నారు. వీరంతా ఎప్పుడు ఎక్కడ ఉంటారో తెలియదని రైతులు విమర్శిస్తున్నారు. అటవీ ప్రప్రదేశంతో పాటు, రెవె న్యూ పొలాల్లో ఉన్న చ్చెట్ల ు అక్రమంగా దొంగలించినప్పటికీ రెవె న్యూ అధికారులు సైతం ఎలాంటి పట్టింపు లేకుండా వ్యవహారిస్తున్నారని రైతులు మండి పడుతున్నారు. అయితే రెవె న్యూ, అటవీ శాఖ అధికారులు అ ామతులు ఇచ్చినప్పటికీ, కలప వ్యాపారులపై ఒక నిఘ ఉంచాలని వారు పేర్కొంటున్నారు. అ ామతులు ఒక చోట ఇస్తే, మరో చోట కలపు నరికి తరలిస్తున్నారు. అదే కాక ఒకటి, రెండు చెట్లు నరికేందుకు అ ామతులు తీసుకొని పదుల సంఖ్యలో చెట్లు నరుకుతున్నారని రైతులు చెపుతున్నారు. దీనిపై రెవె న్యూ, అటవీ శాఖ అధికారులు పర్యావేక్షించాలని వారు కోరుతున్నారు.

# అద్రాస్‌పల్లిలో వీధి కుక్కల స్వైర విహారం

**చిన్నారిపై కుక్కల దాడి..తీవ్రగాయాలు**

**కుక్కల దాడి నుంచి పాపను కాపాడిన స్థానికులు**

**చికిత్స నిమిత్తం ఉస్మానియాకు తరలింపు**

**శామీర్‌పేట, మార్చి 17, ప్రభాతవార్త**

అద్రాస్‌పల్లి గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేసి చిన్నారి పాపపై దాడి చేశాయి. ఈ దాడిలో చిన్నారి పాప తీవ్రగాయాలకు గురైంది. అద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన కరుణాకర్ కూతురు చిన్నారి పాప రుష్మితా సాయి (18నెలలు) ఇంటి ముందు ఆడుకుంటు ఉండగ వీధి కుక్కలు దాడి చేసి ముఖంపై, శరీరంపై తీవ్రగాయాలకు గురిచేయటం జరిగింది. ఆదివారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. వీధి కుక్కల దాడిలో చిన్నారి పాప తీవ్రగాయాలకు గురికావటం, ముఖంపై, శరీరభాగాలపై కుక్కలు చుట్టుముట్టి కరవటంతో తీవ్రగాయాలు ఏర్పడినట్లు బాధితులు పేర్కొన్నారు. స్థానికులు, కుటుంబ సభ్యులు చూసి వెంటనే ఆ వీధి కుక్కలను చెదరగొట్టి చిన్నారి పాపను కాపాడారు. అప్పటికే తీవ్రంగ కుక్కలు ఆ పాపను


తీవ్రంగా గాయపడిన రుష్మితా సాయి

కరిచి తీవ్రగాయాలకు గురిచేసినట్లు తండ్రి కరుణాకర్, స్థానికులు, బాధితులు తెలిపారు. అయితే ఆ పాపను చికిత్స నిమిత్తం నగరంలోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించగ అత్యవసర మెరుగైన చికిత్స అవసరంగ భావించి ఉస్మానియా ఆసుపత్రికి పాప రుష్మిత సాయిని రెఫర్ చేసినట్లు తెలిపారు. ఆ పాపకు చికిత్స కోసం డబ్బులు కూడ లేవని తండ్రి కరుణాకర్ బోరుణ విలపించారు. గతంలో కూడ అద్రాస్‌పల్లి గ్రామంలో వీధి కుక్కల దాడి ఇలాంటి సంఘటనలు కూడ జరిగినట్లు, వీధి కుక్కల పట్ల సంబంధిత అధికారులు మాత్రం పట్టిపట్టనట్లు వ్యవరించటం వల్ల చిన్నారి పాపపై దాడులు చేశాయని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే గ్రామంలో వీధి కుక్కల బెడద ఏర్పడిందని స్థానికులు ఆరోపించారు. వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ స్పెషల్ ఆఫీసర్, సిబ్బంది వారు, పశుసం వర్ధకశాఖ అధికారులు స్పందించి గ్రామంలో వీధి కుక్కల బారి నుంచి చిన్నారులను కాపాడాలని బాధితులు, స్థానికులు కోరారు. వెంటనే అద్రాస్‌పల్లి గ్రామంలో ఉన్న వీధి కుక్కలను గ్రామం నుంచి తరలించాలని స్థానికులు కోరారు. ఈ కుక్కల దాడి సంఘటన అద్రాస్‌పల్లి గ్రామంతో పాటు మూడుచింతలపల్లి, శామీర్‌పేట మండలాల్లోనూ అందరిని కలతకు గురిచేసింది. వీధి కుక్కలతో గ్రామాల్లో చిన్నారులను కాపాడుకోవటానికి ప్రజలు అప్రమత్తంగ ఉండాల్సిన అవసరం ఉంది. ఈ విషయం శామీర్‌పేట ఉమ్మడి మండలంలో చర్చనీయాంశంగ మారి అందరిని కలతకు గురిచేసింది.

# ఎన్నికల క్షేత్రంలో బూత్ కమిటీలపాత్ర కీలకం

**భాజపా పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

**చేవెళ్ల, మార్చి 17 ప్రభాతవార్త :** దేశంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించి అధికారం చేపడుతుందని చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని సిహెచ్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంను మాజీ శాసన సభ్యులు కేఎస్ రత్నంతో కలిసి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వ ర్‌రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ... ఎన్నికల క్షేత్రంలో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమన్నారు. భారతీయ జనతా పార్టీలో బూత్ సభ్యులకు ఉన్న ప్రాధాన్యత వేరే ఇతర నాయకులకు లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీకి లాభమే అన్నారు. ప్రతిపక్ష పార్టీలకు అభ్యర్థులకు దొరకక ఇతర పార్టీల నుండి చేర్చుకుంటున్నారని తెలిపారు. సిట్టింగ్ ఎంపీ రంజీత్‌రెడ్డి దోచుకున్న సొమ్మును దాచుకోవడానికి అధికా ర పార్టీవైపు చూస్తున్నాడన్నారు.నేను ఎంపీగా ఉన్నప్పుడు బీజాపూర్ హైదరాబాద్ హైవే తెచ్చిన.. రాష్ట ప్రభుత్వం భూ సేకరణ వల్ల రోడ్డు పను లు ఆగిపోయాయని తెలిపారు. ఖచ్చితంగా మళ్లీ గెలు స్తున్న... ఆ తర్వాత రోడ్డును పూర్తి చేస్తానని హామి ఇచ్చారు. చేవెళ్లలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతి ఒక్కరూ చేవెళ్ల పార్లమెంట్ సీటు కైవసం కోసం కలిసి కట్టుగా పనిచేసి ప్రధాని మోడీకి చేవెళ్ల ఎంపీ సీటును కానుకగా ఇద్దామని తెలిపారు.ప్రతి ఒక్కరూ మోడీ ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చాలని తెలిపారు. జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి,మండల అధ్యక్షులు పాండు రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డి,శంకర్‌పల్లి మున్సిపల్ అధ్యక్షులు సురేష్, సీనియర్ నాయకులు రమణారెడ్డి, బీజేపీ నాయకులకు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



# ఓవర్‌లోడ్ వాహనాలపై లారీ యజమానుల సంఘం జులూం..!

**చేతులెత్తేసిన రవాణాశాఖ అధికారులు**

**తాండూరు, మార్చి 17, ప్రభాతవార్త :** తాండూరు ప్రాంతంలో ఓవర్ లోడ్ వాహనాలపై చర్యలు చేపట్టాల్సిన రవాణాశాఖ అధికారులు చేతులెత్తేశారు. ప్రైవేట్ వ్యక్తులు ఓవర్ లోడ్ వాహనాలను అక్రమంగా నిలిపి వేసి వారి నుండి బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇదే క్రమంలో తాండూరు ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓవర్ లోడ్ వాహనాలను బలవంతంగా స్వాధీనం చేసుకొని పట్టణంలోని బస్ డిపోలో సీజ్ చేయిస్తున్నారు. ఈ తతంగంపై లారీ యజమానుల నుండి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతుంది. కొంత మంది చేస్తున్న ఈ బలవంతపు కార్యక్రమాలపై స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదులు అందాయి. అంతేకాకుండా ఎమ్మెల్యే మనోహార్ రెడ్డి సోదరుడు శ్రీనివాస్‌రెడ్డి వద్దకు కూడా ఈ పంచాయితీ వెళ్లింది. దీంతో ఓవర్ లోడ్‌పై రవాణాశాఖ అధికారులు మాత్రమే చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రైవేట్ వ్యక్తులు బలవంతంగా వాహనాలను ఆపడం చట్టవిరుద్ధమని ఆయన అన్నారు. శుక్రవారం ఓ లారీ యజమాని వద్దకు వెళ్లి బలవంతంగా లారీ అద్దాలను ధ్వంసం చేసిన సంఘటన వెలుగు చూసింది. ఈ సంఘటనపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం తాండూరు నుండి సుమారు 400వాహనాలు రవాని అవుతున్నాయి. సిమెంట్, నాపరాయి, ఎర్రమట్టి తదితర సరకు రవానా చేస్తున్న విషయం తెలిసిందే. తాండూరులో రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ ఉన్నా ప్రయివేట్ వ్యక్తులు లారీలను బలవంతంగా నిలిపి వేయడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# నారాయణరావు-చానల్ కాలువ పునర్నిర్మాణ పనులు

**రూ.1.17 కోట్లు మంజూరు.. ఇరిగేషన్‌కాలువ మరమ్మత్తులు**


ఎదులాబాద్‌లో ఇరిగేషన్ కాలువ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న జడ్పీచైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, మార్చి 17, ప్రభాతవార్త:** సాగునీటి పారుదల కాలువలను పటిష్టం చేయడం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని నారాయణరావుచానల్ కాలువ మరమ్మత్తు పనులకు ప్రభుత్వం రూ.1.17 కోట్లు మంజూరు చేసింది. పీర్జాదీగూడ నుంచి కాచవానిసింగారం వరకు 5 కిలోమీటర్లు మేర నారాయణరావు కత్వా మరమ్మత్తులకు రూ.78.50 లక్షలు మంజూరు కాగా ఎదులాబాద్ లక్ష్మీనారాయణచెరువు పంటకాలువ మరమ్మత్తుకు రూ.38 లక్షలు మంజూరు అయ్యాయి. కాలువ పలుచోట్ల ధ్వంసమై నీటి పారుదలకు ఇబ్బందులు రావడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన పంపగా నిధులు కేటాయించారు. ఎదులాబాద్‌లోని లక్ష్మీనారాయణ చెరువు ఆయకట్టు కింద పంటపొలాలకు నీరందించే ఇరిగేషన్ కాలువ గతంలో కురిసిన భారీ వర్షాల చెరువు వరదకు కొట్టుకుపోయి ధ్వంసం కావడంతో అలుగు, తూము, కాలువల మరమ్మత్తు పనులు చేపట్టాలని నిధులు మంజూరు చేశారు. ఈమేరకు ఎదులాబాద్‌లో మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు కొబ్బరికాయలు కొట్టి కాలువ మరమ్మత్తు పనులకు భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి గట్టగళ్ల రవి, ఇరిగేషన్ డీ శ్రీనివాస్, ఏఇ పరమేశ్, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, సొసైటీ డైరక్టర్ కొమిరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ డైరక్టర్లు జవాజి సత్తయ్య, గాయరు విశ్వనాథం, మాజీ వార్డు సభ్యులు ఉదారి సత్యనారాయణ, నీటిసంఘం మాజీ అధ్యక్షులు సింగారం సుక్కయ్య, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త ఇంద్రారెడ్డి, నాయకులు ప్రేమ్‌చందర్‌రెడ్డి, సామల అమరేందర్, కంట్లం ఓంప్రకాష్, పుర్రు బస్వయ్య, మంకం శ్రీను, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌ఓబీ బాధితులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేలా సహకరించాలి

**ఘట్‌కేసర్, మార్చి 17, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వేవంతెనలో ఇండ్లు, దుకాణాలు, స్థలాలు కోల్పోయిన నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా అధికారులతో చర్చించాలని బాధితులు ఆదివారం టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు వినతిపత్ర ం అందజేశారు. ఘట్‌కేసర్‌లో రైల్వేగేటు వద్ద గత 15 సంవత్సరాలుగా నిర్మిస్తున్న రైల్వేవంతెనలో ఇండ్లు స్థలాలు కోల్పోయిన బాధితులకు సరైన నష్టపరిహారం ఇవ్వలేదని, కొండాపూర్ సర్వేనంబర్ 257లోని ప్రభుత్వభూమిలో 60 గజాల చొప్పున ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇప్పటి వరకు స్థలాలు చూపలేదని తెలిపారు. ఈమేరకు మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణల ఆధ్వర్యంలో బాధితులు వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి సమస్యను వివరించారు. గత 45 ఏళ్లుగా రహదారి పక్కన దుకాణాలు నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్న తమకు వంతెన వల్ల వ్యాపారాలు కోల్పోయి తీవ్ర అన్యాయం జరిగిందని 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్ట పరిహారం గజానికి రూ.40,000లు చెల్లించడంతో పాటు 100 గజాల ఇళ్ల స్థలాలు ఎక్కడైనా అప్పగించాలని వారు కోరారు. బాధితులు మెడబొయిన శంకర్, కొన్నె శేఖర్, బి.మహేశ్, మానేక శివ, రాజేశ్వర్‌లాల్, బర్ల సుబాష్, ఎం.వెంకటేశ్, రాజు తదితరులు కలిశారు.


వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యం

**కాంగ్రెస్ నేతలు బండి రమేష్, జగదీశ్వర్‌గౌడ్**



సమావేశంలో పాల్గొన్న బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 17, ప్రభాతవార్త: కమ్మ సామాజిక వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన పేద, మధ్యతరగతుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆదివారం మియాపూర్ డివిజన్ ఆల్విన్‌కాలనీ చౌరస్తా నందు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు మనెపల్లి సాంభశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్‌గౌడ్, నియోజకవర్గ నాయకులు, ప్రజలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారు తెలుగు ప్రజల ఆరాధ్యదైవం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లేబర్ సెల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వీరేందర్ గౌడ్, నాయకులు ఇలియాస్, షరీఫ్, నాగేశ్వరరావు, కె.ప్రసాద్, కె.వెంకటేష్, సత్యనారాయణ, డివి ప్రసాద్, రాజేస్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లోకి చేరికలు



కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన కార్యకర్తలు

**కొలన్ శ్రీనివాస్‌రెడ్డి**

నిజాంపేట్, మార్చి 17, ప్రభాతవార్త : ఆరు గ్యారెంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని కొలన్ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్1కి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు 200మంది కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు మాట్లాడుతూ కొలన్ శ్రీనివాస్‌రెడ్డి చేస్తున్న సేవకు, పేద ప్రజలకు ఆయన చేస్తున్న సేవాగుణాన్ని చూసి, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తాము కూడా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలన్ కృష్ణారెడ్డి, లింగాల గంగాధర్, కొలన్ బాలరెడ్డి, కొలన్ వీరేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, రామచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళామణులకు శృతిలయ-సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారాలు

రవీంద్రభారతి, మార్చి 17 ప్రభాతవార్త : సీల్‌వెల్ కార్పొరేషన్, ఆర్ఆర్ ఫౌండేషన్, శృతిలయ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలకు చెందిన ప్రముఖ మహిళామణులకు శృతిలయ-సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు బండారు సుబ్బారావు, పబ్బతి రవికుమార్, యలమంచిలి జగదీష్‌లు ఆదివారం ఉదయం మీడియాకు తెలిపారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ నెల 20 బుధవారం మధ్యాహ్నం 2నుండి రాత్రి 10గంటల వరకు శోభన్‌బాబు దివ్యస్మృతిలో సీల్‌వెల్ సుస్వరాలు శీర్షికన శోభన్‌బాబు చిత్రగీతాలతో ఎవరీ చక్కనివాడు పేరున నవరసగాయని ఆమని నేతృత్వంలో జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయనున్న తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, విశిష్ట అతిథులు కోలేటి దామోదర్, డా. మహ్మద్‌రఫీ, కుసుమ భోగరాజు, రామకృష్ణ తదితరులతో కలిసి పద్మశ్రీ డి.ఉమామహేశ్వరి, సి.విజయలక్ష్మిశర్మ, డా. వనజ ఉదయ్, డా. జయప్రద రామమూర్తి, సమ్మెట విజయ, పి.అపర్ణ, డా. కె.స్వరూప, డా. నిరుపమ సునేత్రిలకు శృతిలయ-సీల్‌వెల్ స్త్రీశక్తి పురస్కారాలతోపాటు కె.వి.రావు, జి.ఎస్.కుమారస్వామి, డా. డి.సునీల్‌లకు శోభన్ స్ఫూర్తి సేవా పురస్కారాలు ప్రదానం చేస్తారని వారు మీడియాకు వివరించారు.

## ప్రభుత్వం అద్దెలు చెల్లించలేదని 110 పాఠశాలలు తాళాలు వేశాం

**అద్దెలు 4 కోట్లు చెల్లించేంత వరకు తాళాలు తీసేది లేదు**

సైఫాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం గత మూడేళ్ళ నుంచి అద్దెలు చెల్లించనందున ప్రభుత్వ ప్రాథమిక, హైస్కూల్స్‌కు తాళాలు వేశామని, డబ్బులు చెల్లించేంత వరకు తాళాలు తీసేది లేదని రెంటెడ్ బిల్డింగ్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అతీఫ్, నాయకులు మహమ్మద్ వహీద్ ఉద్దన్, జహింగీర్ ఆలీ, మెహమ్మద్ మొయినుద్దీన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం జంటనగరాలలోని 110 స్కూల్స్‌కు అద్దెలు నాలుగు కోట్ల రూపాయలు చెల్లించకుండా యాజమానులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు. తాము అప్పులు చేసి విద్యుత్ బిల్లులను చెల్లిస్తున్నామని అయినప్పటికి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అద్దెల విషయంలో ఇప్పటికే రాష్ట్ర ఉప ముఖ్యమ ంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర విద్యా శాఖాధికారలకు వినతి పత్రాన్ని సమర్పించామన్నారు.

## డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి



స్థానికులతో మాట్లాడుతున్న భరత్ సింహారెడ్డి

**భరత్ సింహారెడ్డి**

పేట్‌బషీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త: స్థానిక ప్రజలకు ఇబ్బందిలేకుండా డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్‌సింహారెడ్డి అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి గాయత్రి నగర్‌లో నూతనంగా శాంక్షన్ అయిన భూగర్భ డ్రైనేజీ పనులతో ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు భరత్‌సింహా రెడ్డికి తెలియజేయడంతో స్థానికులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. అనంతరం ఇరిగేషన్, వాటర్‌వర్క్స్ అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు టి.మహేందర్ సింగ్, సంజీవ్‌రెడ్డి, బ్రిజేష్, వి.శ్రీరాములు, మహేష్, ఎన్.వెంకట్, సురేష్, చంద్రశేఖర్, జి.శ్రీనివాస్, సాయిచరణ్, సతీష్, భూపాల్, మలరాం, రజనీకాంత్, మనోజ్, విజయ, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ మండలం పరిధిలో ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కానున్న 7920 మంది విద్యార్థులు : ఎంఇఓ ఆర్.రాంరెడ్డి

చార్మినార్, మార్చి 17 ప్రభాతవార్త : మార్చి నెల 18 నుంచి ఏప్రిల్ నెల 2వ తేదీ వరకు జరగనున్న పదివ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని రాజేంద్రనగర్ మండలం విద్యాశాఖాధికారి ఆర్.రాంరెడ్డి తెలిపారు.రాజేంద్రనగర్ పరిధిలోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా రాజేంద్రనగన్ మండల విద్యా శాఖాధికారి ఆర్.రాంరెడ్డి మాట్లాడుతూ పదివ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని వసతులు కల్పించామని తెలిపారు.ప్రతీ రోజు ఉదయం 9.30 గంటలు నుంచి 12.30 గంటలు వరకు పదివ తరగతి పరీక్షలు జరుగుతాయని విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండ ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ఆయన కోరారు.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో పరిధిలో ఆరు పరీక్షా కేంద్రాలలో 1520 మంది విద్యార్థులు,రాజేంద్రనగర్‌లో 13 పరీక్షా కేంద్రాలలో 3600 మంది విద్యార్థులు,గండిపేట మండలం పరిధిలో పది పరీక్షా కేంద్రాలలో 2800 మంది విద్యార్థులు పదివ తరగతి పరీక్షలు రాయనున్నారని ఆయన వెల్లడించారు.

### ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా నాచారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



నాచారం, మార్చి 17 ప్రభాతవార్త: ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా ఆదివారం నాచారంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఆదేశాల మేరకు నాచారం అంబేద్కర్ విగ్రం వద్ద మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కొరపాక అంజి మాదిగ, పల్లెర్ల నరేష్ మాదిగ, ఎల్లా సంతోష్ కుమార్ మాదిగ, పెద కంటే నరేష్ మాదిగ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ కేవలం కవితను రాజకీయ లబ్ధికోసమే అరెస్టు చేశారని ఆరోపించారు. ఆమెను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అరెస్టులు, జైలు జీవితాలు తమకు కొత్తేమి కాదన్నారు.

## నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలి

**జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్**

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 17, ప్రభాతవార్త : నిరుద్యోగ యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని కూకట్‌పల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని శిల్ప వెన్యూ దగ్గర నిరుద ్యగ యువకులైన ప్రశాంత్ నాయుడు, మహేంద్ర ప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన రీలిష్ అండ్ చెరీష్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ కో ఆర్డినేటర్ కొల్ల శంకర్, మాదాసు అశోక్, వేణు గోపాల్, పులగం సుబ్బు, రాష్ట్ర బిజెపి కిషాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గాదె శ్రీనివాస్, కౌశిక్, పెద్దిరెడ్డి, భరత్‌వర్మ, సాయి వర్మ, నాగేంద్ర, కుమార్ చైతన్య, మాధవ నాయుడు, జయంత్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఏర్పాటుతోనే సికింద్రాబాద్ అభివృద్ధి



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న గుర్రం పవన్‌కుమార్ గౌడ్

సికింద్రాబాద్, మార్చి 17 ప్రభాతవార్తః ప్రత్యేక జిల్లా ఏర్పాటుతోనే సికింద్రాబాద్ అభివృద్ధి సాధ్యమని సికింద్రాబాద్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, 40 జీహెచ్‌ఎంసీ డివిజన్‌లతో కలిసి సికింద్రాబాద్ చేయాలని పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రాలను సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యాక్రమంలో బాల్‌రాజ్ యాదవ్, శైలేందర్, కృష్ణ, సాగర్, అశోక్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయి గ్రంథ పురస్కారాలు

నాంపల్లి, మార్చి 17 ప్రభాతవార్త : తిలక్‌నగర్ హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్తు 2024వ సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రంథ పురస్కారాలకు సూచనలు, గ్రంథాలను ఆహ్వానిస్తున్నట్లు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య ఆదివారం ఒక ప్రకటనలో మీడియాకు తెలిపారు. ఇందుకుగాను 2022, 2023 సంవత్సరాల్లో తొలిసారి ముద్రణ పొందిన పుస్తకాల ను పంపాలని, పద్యం/గేయకవిత్వం; వచన కవిత్వం; కథ, నవల; సాహిత్య విమర్శ; ఇతరత్రాలు; యువ పురస్కారం అనే ఏడు విభాగాల్లో అందజేయనున్నట్లు వివరించారు. పోటీకి గ్రంథాలు పంపేవారు జన్మతః తెలంగాణ వారై ఉండాలని, ఇతర ప్రాంతాలవారు అర్హులు కారని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. కవిత్వం 60 పుటలకు, మిగతా ప్రక్రియల్లో పుస్త కాలు వందపుటలకు తక్కువ ఉండరాదు. రచయితలు తమ పుస్తకాలను మూడుప్రతుల చొప్పున నేరుగా పంప వచ్చు.

## చొల్లేటి రమేశ్‌ను అభినందించిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ



కంటోన్మెంట్,మార్చి 17ప్రభాతవార్త: కంటోన్మెంట్ 5వ వార్డు వాసవి కాలనీ ప్రాంతానికి చెందిన వినియోగదారుల హక్కుల పరిరక్షణ కమిటీ అసెంబ్లీ అధ్యక్షుడు చొల్లేటి రమేశ్‌ను తెలంగాణ వినియోగదారుల హక్కుల తెలంగాణ ర్ష్టా అధ్యక్షులు శ్రీహరిబాబు అభినందించారు. ఈ నెల 15న న్యూ ఢిల్లీలో జరిగిన సదస్సులో అయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతరులకు సహాయం చేసినపుడే జీవితానికి సార్ధకత



మజీద్‌ఈఫాతిమా వద్ద ఇఫ్తార్ విందులో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి రమేష్

యూసుఫ్‌గూడ, మార్చి 17, ప్రభాతవార్త : రంజాన్ మాసంలో ఉన్న దానిలో కొంత ఇతరులకు సహాయం చేసినపుడే జివితంలో సార్థకత లభిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి రమేష్ అన్నారు.మజీద్‌ఈ ఫాతిమా వద్ద మజీదు అధ్యక్షులు మహ్మద్ కలీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బండి రమేష్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో షేక్ మొహ్మద్ మక్బూల్ షరీఫ్, మహ్మద్ షరీఫ్, నాగిరెడ్డి, మందిర్ తదితరులు పాల్గొన్నారు.

## కవిగా, రచయితగా సుప్రసిద్ధులు చిలకమర్తి లక్ష్మీనరసింహాం



ప్రసంగిస్తున్న విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాశీ విశ్వేశ్వరరావు, చిత్రంలో కళావిఎస్.జనార్దనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: కవిగా, రచయితగా, నాటకకర్తగా, పాత్రికేయుడిగా చిలకమర్తి లక్ష్మీనరసింహాం ఎంతో పేరును సంపాదించారని విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు అన్నారు. ఆదివారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో శతాబ్దిపూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా ప్రముఖ సాహితీవేత్త, సంఘసంస్కరణవాది, విద్యావేత్త చిలకమర్తి లక్ష్మీనరసింహాం సంస్మరణ సభ గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ కాశీవిశ్వేశ్వరరావు మాట్లాడుతూ సంఘ సంస్కరణవాదిగా, విద్యావేత్త లక్ష్మీనరసింహాం అని అన్నారు. 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభ కాలంలో తెలుగు సాహిత్యాభివృద్ధికి, తెలుగునాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన మహామహుల్లో చిలకమర్తి లక్ష్మీనరసింహాం ఒకరని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు, హాస్యవధాని శంకరనారాయణ, పాత్రికేయులు, సాహితీవేత్త తంగిరాల చక్రవర్తి, ప్రముఖ సంఘసేవకులు పబ్బా వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

## నోటుకు ఓటు వేయకు ప్రజాస్వామ్యాన్ని కాటేయ్యకు

**చేవేళ్ళ ఎంపి అభ్యర్థి ప్రముఖ సివిల్ ఇంజనీర్ సూర్యప్రకాష్‌రెడ్డి**

సైఫాబాద్, మార్చి 17 ప్రభాతవార్త:నోటుకు ఓటు వేయకు ప్రజాస్వామ్యాన్ని కాటేయ్యకు అనే నినాదంతో తాను చేవేళ్ళ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటి చేస్తున్నానని ప్రముఖ సివిల్ ఇంజనీర్ ఈసరి సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. నాణ్యమైన విద్య, ఆరోగ్యం, బీమా, సత్వర న్యాయం, అవినీతి నిర్మూలన, రాజకీయ సంస్కరణలు, అధునాతనంగా గ్రామాల అభివృద్ధి అనే అంశాలపైన ప్రజలకు భరోసా ఇస్తూ ఎన్నికల బరిలోకి దిగుతున్నానని ఆయన చెప్పారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పుష్కలంగా వనరులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఏలాంటి వనరులు లేని దేశాలు అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. తాను వృత్తి రిత్యా సివిల్ ఇంజనీర్‌నని, ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలు తిరిగానని, దేశంలో జరుగుతున్న అభివృద్ధిని గమనించానని, భారతదేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దటానికి చాలా లోతుగా పరిశీలించాలని, తనను గెలిపిస్తే దేశాన్ని, చేవేళ్ల నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ది చేసి తీర్చిదిద్దుతానని చెప్పారు.

## పల్లె చెరువులో వైభవంగా సామూహిక బోనాలు



బోనాల జాతర ఉత్సవాల్లో పాల్గొన్న మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 17 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పల్లె చెరువులో ఆదివారం గంగపుత్ర సంఘం, మత్స్య శాఖ పరిశ్రమ సహకార సంఘం ఆధ్వర్యంలో వైభవంగా సామూహిక బోనాల జాతర ఉత్సవాలు జరిగాయి.మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి బోనాల జాతర ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గంట శంకర్, ఉపాధ్యక్షులు జి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు పాండు యాదవ్,శంకర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు : బిఎన్ శెట్టి



హోమంలో పాల్గొన్న మార్గదర్శక్ హైస్కూల్ కరస్పాండెంట్ కవిత రాణి,ప్రిన్సిపాల్ బి.ఎన్.శెట్టి తదితరులు

చార్మినార్, మార్చి 17 ప్రభాతవార్త : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని చార్కమాన్‌లోని మార్గదర్శక్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బి.ఎన్.శెట్టి అన్నారు. మార్గదర్శక్ హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన హోమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరవుతున్న పాఠశాలకు చెందిన విద్యార్ధులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్ధులు బాగా చదువుకుని ఉన్నత రంగాలలో రాణించాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కవిత రాణితో పాటు విద్యార్ధులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రశ్నించినప్పుడే మెరుగైన సమాజం



ఉమెన్ ఎంపవర్ మెంట్ అవార్డులు అందుకున్న మహిళలు

బేగంపేట మార్చి 17,ప్రభాతవార్త : సమాజంలో వివిధ రంగాల్లో విధులు నిర్వర్తిస్తూ తమ కంటూ ఒక ప్రత్యేక గుర్తింపుతో ముందుకు నడుస్తూ ఎంతోమంది నేటి తరం మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తున్న తెలంగాణాకు చెందిన 50మంది మహిళలను సేవ్ ద గర్ల్ ఛైల్డ్ ,ముందడుగు ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం హరిత ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో ఎంపవర్డ్ ఉమెన్ అవార్డ్స్ 2024పేరుతో సత్కరించారు.మాజీ అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ,రెడ్ క్రాస్ ఛైర్మన్ అజయ్ మిశ్రా,చంచల్‌గూడా జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్ ,ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీపట్నాయక్,ముందడుగు ఫౌండేషన్ ఫౌండర్ రాజేంద్ర,సలహాదారులు కళింగకృష్ణ,అసిస్టెంట్ ప్రొఫెసర్ సుభాషిణి,ముందడుగు డైకర్టర్ జయరాం,మహిళలను అవార్డులతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కొమటి రమేష్ బాబు ,బత్తిన రాజేష్,వరికుప్పల గంగాధర్,కొక్కుల ప్రశాంత్,నూలి గుప్తా,హరి ప్రకాష్,హరి,లక్ష్మికళ,గీత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ అజయ్ మిశ్రా మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు లేని రంగం లేదన్నారు.అన్ని రంగాల్లో వారు తమ ప్రతిభను చూపుతున్నారని అన్నారు.గ్రామ స్థాయి నుంచి మహిళల ప్రతిభను గుర్తించి వారిని సత్కరించడం మంచి పరిణామమని అన్నారు.

## బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రజలు

మెహిదీపట్నం, మార్చి 17, ప్రభాతవార్త : బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఉస్మాన్ బిన్ అల్ హజ్రీ అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, అందులో బాగంగా ఆపార్టీ కార్వాన్ డివిజన్ అధ్యక్షులు జగన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నియోజకవర్గంలోని వివిద పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉస్మాన్‌బిన్ అల్ హజ్రీ వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్వాన్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందన్నారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్ నాయకులు ఆదర్శ్ మౌర్య, ప్రవీణ్‌చారిలు పాల్గొనగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో జె.దుర్గేష్, ఆర్.హనుమంత్, ఆర్.సురేందర్, ఆర్.సుదర్శన్, జె.రమేష్, బి.విక్కి, యుగేందర్‌లు ఉన్నారు.

## ఆంజనేయస్వామి శిఖర ప్రతిష్ట, శ్రీమహాలక్ష్మీ విగ్రహ యంత్ర ప్రతిష్ఠా మహోత్సవం

పేట్ బషీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ మండల్, సుచి త్ర సర్కిల్, బజరంగ్ హిల్స్ శ్రీ భక్త కార్యసిద్ధి హనుమాన్ దేవస్థానంలో ఈ నెల 23వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఆంజనేయస్వామి శిఖర ప్రతిష్ట, శ్రీ మహాలక్ష్మీ విగ్రహ యంత్ర ప్రతిష్ఠా మహోత్సవం జీయర్ స్వాములు, మఠాధిపతులు ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు యజ్ఞాచార్య అధ్యక్షులు గోవర్ధన ప్రవీణ్ కుమారాచార్య స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరన్నారు.

## ఉపాధి కోల్పోతున్న ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఆటోయూనియన్ ప్రతినిధులు**

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం వల్ల చాలా మంది ఆటోడ్రైవర్లు ఉపాధి, ఆదాయం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిఆర్‌టియు ఆటో యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ఈ విషయంలో ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని చర్చించి బడ్జెట్‌లో నిధులు కేటాయించే విషయాన్ని పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ ప్రతినిధులు రూప్‌సింగ్ తదితరులున్నారు.

## వివాహిత ఆత్మహత్య

చార్మినార్,మార్చి 17 ప్రభాతవార్త : వివాహం జరిగిన నలభై ఐదు రోజులకు ఓ వివాహిత ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఫలక్‌నుమా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మహ్మద్ హాసీనా కథనం ప్రకారం.. పాతబస్తీ అంజాద్‌దౌలాబాగ్ బస్తీకి చెందిన సబాబేగం వివాహం నలభై ఐదు రోజుల క్రితం ముస్తాక్‌తో జరిగింది.కాగా సబా బేగం నిన్న రాత్రి ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని అత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సబా బేగం మృత దేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం సబా బేగం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.సబా బేగం ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు.ఈ కేసును ఫలక్‌నుమా పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

నిజాంపేట్, మార్చి 17, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలని చూసి, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకి ఆకర్షితులలై బాచుపల్లి కార్పోరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ కృష్ణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి, కొలన్ బాల్‌రెడ్డి, ఎన్ఎంసి 18వ డివిజన్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ రాజేందర్, ధనరాజ్, వెంకటరెడ్డి, జిత్తు, సందీప్, ఫీరోజ్‌లు ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో, నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కో ఆపరేషన్ హ్యాండ్లూమ్ అండ టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన వారికి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ తరపున శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంటరీ ఎలక్షన్స్‌లో మల్కాజగిరి ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపంచే దిశలో ప్రతి ఒక్కరు తమ శాయశక్తుల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాపర్టీ ట్యాక్స్ పాత బకాయిలు చెల్లించండి.. డిస్కౌంట్ పొందండి

**బేగంపేట డీసీ వి.సమ్మయ్య**



బేగంపేట మార్చి 17,ప్రభాతవార్త : బేగంపేట సర్కిల్ పరిధిలోని ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించని వారు ప్రాపర్టీ ట్యాక్స్ వన్‌టైం సెటిల్మెంట్ స్కీం ఉపయోగించుకోవాలని బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమీషనర్ వి.సమ్మయ్య తెలియజేసారు.ప్రాపర్టీ ట్యాక్స్ వన్‌టైం సెటిల్ మెంట్ స్కీం ఉందని,ఈ స్కీం ఈ నెల 31వరకు ఉంటుందని ఎవరైతే పాత బకాయిలు చెల్లించని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన తెలియజేసారు.ఇందులో 17 అప్లికేషన్లు వచ్చాయని ఆయన తెలియజేసారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు.



కలపత్రాలు విడుదల చేస్తున్న ఎస్ఐ నాయకులు

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలు విడుదల

**తలకొండపల్లి, మార్చి 17, ప్రభావార్త**

ఈ నెల 26 తలకొండపల్లి మండలం చంద్రధనలో డాకర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కులాలకు మతాలకు రాజకీయాలకతీతంగా అందరిని భాగస్వామ్యం చేసే విధంగా కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్ తలకొండపల్లి పూలే అంబేద్కర్ జాతర కమిటీ అధ్యక్షులు సుధాకర్ మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య నాయకులు కనుక వెంకటయ్య ఎమార్పిఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ నాయకులు ధర్వుల రామచంద్రయ్య మాదిగ పోతుగంటి కుమార్ మాదిగ కిరణ్ పూలే ఆశ్వయాదయ్య వెంకటేష్ శ్రీను కార్యనిర్వాకులు గణష్, రమేష్ నాయకులు కటిలా శేఖర్ యాదవ్ పోతుగంటి శేఖర్ మాదిగ శ్రీకాంత్ మాదిగ గణేష్ శ్రీరాములు సత్యం తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి, మార్చి 17 ప్రభావార్త**

దేవునిపడకల్ గ్రామంలో ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం తన అనుచరులు మరియు లట్టుపల్లి మధుకుమార్ రెడ్డిలో కలిసి వెళ్లి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అదేవిధంగా జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు బిజెపి రాష్ట్ర నాయకులు ఆచారిని తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడు శ్రీనుని కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యం బిక్షపతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ది వెరీ బెస్ట్

### పీర్జాదిగూడ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి

**బోడుప్పల్ మార్చి 17 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుండి ( మార్చి18) 10వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి 10వ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సరైన ప్రణాళికలు రూపొందించుకొని, విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షల సమయంలో ఆరోగ్యంపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి ముందే పరీక్షా హాళ్లకు చేరుకునే విధంగా పక్క ప్రణాళిక చేసుకోవాలని తుంగతుర్తి రవి విద్యార్థులకు సూచించారు.

## నందిగామ అయ్యప్ప భక్తుల ఔదార్యం

### ఐదు లక్షల ఆర్థిక సాయం అందజేత



గురుస్వామి కుటుంబ సభ్యులకు రూ.5లక్షల విరాళం అందజేస్తున్న శిష్యులు

**నందిగామ మార్చి 17 ప్రభాతవార్త :** కీర్తిశేషులు గురుబ్రహ్మ శ్రీ సతీష్‌న్ నాయర్ గురుస్వామి కుటుంబ సభ్యులకు ఆదివారం నందిగామ అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూ.5లక్షలు అందజేసి గురు శిష్యులబంధానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఈ సేవలో మాజీ ఏఎంసి చైర్మన్ నారాయణరెడ్డి తాజా మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డి మాజీ సింగిల్ విండో చైర్మన్ రవీందర్‌రెడ్డి ఎంపిటిసి కొమ్ము కృష్ణ మాజీ సర్పంచ్ వంకాయల రాంరెడ్డి జిల్లెల్ల బాల్‌రెడ్డి ఎదిరే శ్రీకాంత్ గౌడ్ రంజిత్‌రెడ్డి రాయికల్ గోపాల్‌రెడ్డి బిదర్శన్ గౌడ్ వీర మల్లేష్ గౌడ్ తుమ్మల నరసింహులు వంకాయల బాల్‌రెడ్డి కృష్ణ జంగయ్యగౌడ్ లింగంగౌడ్ నరసంహగౌడ్ పిట్లలగూడ గ్రామానికి చెందిన ప్రవీణ్ నిరంజన్‌గౌడ్ సి రమేష్ మొగిలిగిద్ద శ్రీను ముదిరాజ్ ఉన్నారు.

## పార్టీల ఫలితంగా అందరితో కలిసి సమన్వయంగా పనిచేస్తా : ఎమ్మెల్యే

**కొత్తూర్, మార్చి 17, ప్రభాతవార్త :** కొత్తూర్ పురపాలికలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజీవ్‌గాంధీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... యువత చెడు మార్గాన నడవకుండా క్రీడాలను ఆస్వాదించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా మంచి మార్గంలో నడిచి సమాజంలో నలుగురికి ఉపయోగపడేలా ఆదర్శంగా ఉండాలన్నారు. తను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అయి ఉన్నా కూడా పార్టీలకతీతంగా అందరం కలిసి సమన్వయంగా పనిచేద్దామన్నారు. తను రాజకీయ పంతాలకు పట్టింపులకు పోను.... మీరు చెప్పిందే వింటా... మీరు మాట్లాడింది వింటా.... మీరు కూడా మంచిదారిలో నడవండి అని సూచించారు. గత పదేళ్ల ఒక కుటుంబం చేతిలో ప్రజలు నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాలు నశించి పోయారని ఇక కాంగ్రెస్ పార్టీ గెలిచాక అందరి జీవితాల్లో వెలుగులు నింపేలా ఎలాంటి రాజకీయ ఫలితాలు పట్టింపులకు పోకుండా సమర ధ్వం తమైన పాలన కొనసాగిస్తానని దీనికి అందరు సహకరించాల న్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జండాగూడెం సుదర్శన్‌గౌడ్, జగన్, కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్, ఎస్సీ సెల్ నాయకులు సురేందర్, ఎంపీటీసీ ఇందూరి శ్రీనివాస్, రవీందర్, తుప్పర రమేష్, గోవిందనాయక్, నవీన్‌చారి, అంజినాయక్, జంగ నరసింహ, కుమారస్వామి, చిల్కమర్రి నరసింహా, తేజేశ్వర్, పెంటయ్య, విక్రమ్, రామకృష్ణ, టోర్నమెంట్ నిర్వాహకులు ఇప్పల వెంకటేష్, సిద్ధాంత్ కుమార్, వెంకట్, మామిళ్ల సురేష్ హాజరయ్యారు.



క్రీడపోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్



గొల్లగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ దృశ్యం

## కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

### కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకర్గం ఇంచార్జి పామెన భీంభరత్

**చేవెళ్ల, మార్చి 17 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకర్గం ఇంచార్జి పామెన భీంభరత్ అన్నారు. చేవెళ్ల మండల పరిదిలోని గొల్లగూడ గ్రామంలో శనివారం రాత్రి రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాణ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్‌లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం ఇంచార్జి భీంభరత్ సమక్షంలో గొల్లగూడ గ్రామ నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేసిందన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా,నర్సింలు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డిలు పాల్గొన్నారు.

### గొల్లగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ

గొల్లగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షులుగా చంద్రయ్యల జంగయ్య,ఉపాధ్యక్షులు చెవుల గుజరయ్య, చెవుల శంకరయ్య, కార్యదర్శి గొంగళ్ల రామ చంద్రి,క్యాషియర్‌గా బంటు మహేందర్,సలహాదారులు వాన రాశి సత్యనారాయణ, ఫతేపురం నరసింహులు, సెక్రటరీ మంగలి రాములు,కార్యవర్గ సభ్యులు ఊరెళ్ల జంగయ్య, మోత లింగం నాగుల యాదయ్య, చెవుల నర్సింహులు, శంకరయ్య, వెంకటేషం, శ్రీశైలం, జంగయ్య, రఘుపతి, సత్తయ్య, మురారి,సత్తయ్య, మల్లేశం, శంకరయ్య,రామకోటి, కాంగ్రెస్ యూత్ కమిటి యూత్ అధ్యక్షులు తూర్పు మల్లేష్, ఉపాధ్యక్షులుగా మహేందర్‌గౌడ్, మహేందర్, క్యాషియర్ రవీందర్, ప్రధాన కార్యదర్శి శివకుమార్, కార్యదర్శి క్రరెన్నోళ్ల మల్లేష్,సలహాదారు మహేందర్, కార్యవర్గ సభ్యులు సురేష్, హరీష్, అనిల్, శశికాంత్, మహిపాల్‌లను ఎన్నుకున్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

**తాండూరు, మార్చి 17, ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన తాండూరు మండలం సిరిగిరిపేట్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్డే పరమేష్(24) అనే తల్లిదండ్రులు కోల్పోవడంతో అన్న వదినల దగ్గరే ఉంటున్నాడు. రోజు కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత 15రోజుల క్రితం వడ్డే పరమేష్‌కు మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన యువతితో నిశ్చితార్థం జరిగింది. ఉగాది తర్వాత పెళ్లి కూడా చేయాలని నిర్ణయించారు. అయితే, పరమేష్ పెళ్లి విషయంలో ఇంట్లో గొడవలు ప్రారంభమయ్యాయి. పెళ్లి చేయాలంటే డబ్బులు కావాలని.. డబ్బులు మీరే సమకూర్చాలంటూ అన్నా వదినలతో చెప్పాడు. ఈ క్రమంలో శనివారం రాత్రి కూడా ఇదేవిధంగా ఇంట్లో గొడవ జరిగింది. ఆదివారం ఉదయం పరమేష్ తన ఇంటి ఆవరణలో అనుమా నాస్పద స్థితిలో మృతి చెంది పడిఉన్నాడు. గమనించిన స్థానికులు విషయాన్ని కరణ్‌కోట్ పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సీఐ అశోక్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అన్నా వదినలపై అనుమానం వ్యక్తం చేయడంతో వారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మృతుడి మేనమామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

### పది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన ఎమ్మెల్యే

**తాండూరు, మార్చి 17, ప్రభాతవార్త :** పరీక్ష సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి తెలిపారు. నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు ఆదివారం ఎమ్మెల్యే ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఒత్తిడి భయాందోళనకు లోనుకాకుండా పరీక్షలు రాసి విజయం సాధించాలని అన్నారు. జీవితంలో ఉన్నత చదవులకు తొలిమెట్టు అయిన పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

### మల్కాజిగిరి ఎంపి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**కీసర,మార్చి17,ప్రభాతవార్తః** పద్మశాలిలు రాజకీయంగా ఎదగాలని మేడ్చల్ మాల్కాజిగిరి బిజెపి ఎంపి అభ్యర్ధి ఈటల రాజేందర్ అన్నారు.ఆదివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీలోని రోడ్ నెంబర్ 7లో పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్క బిజేపి కార్యకర్త కష్టపడి తనను ఎంపిగా గెలిపించాలని కోరారు. బిఆర్‌ఎస్,కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు చేసిన మోసాలను ప్రజలకు వివరించి ఓట్లను అడగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్‌గౌడ్,నాయకులు అక్కల సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కీసరగుట్టలో ఆత్మీయ సమ్మేళనం



ఎంపిటిసి తటాకం నారాయణశర్మను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

**కీసర,మార్చి17,ప్రభాతవార్తః** ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 1974 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్దులు కీసర ఎంపిటిసి తటాకం నారాయణ శర్మ ఆద్వర్యంలో ఆదివారం కీసరగుట్టలో గోల్డన్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఇందులో పూర్వ చదువుకున్న విద్యార్దులు తీపి జ్ఞాపకా లను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాద్యాయులు ఎల్లయ్య, వెంకట రాంరెడ్డి, విద్యార్దులు పెంటయ్య, మానసగుణసుందరి, శారద,ఆంజనేయులు, హనుమంత్‌రావు, నర్సింగ్‌రావు,విఠలేశ్వరశర్మ,నర్సింహ్మారావు,దశరథలు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభ చూపిన చిన్నారులు

**షాద్‌నగర్, మార్చి 17, (ప్రభాతవార్త) :** ఆపద సమయంలో తమను తాము కాపాడుకోవడానికి ఎంతగానో ఉపయోగపడే కరాటేలో చిన్నారులు ఎంతగానో ప్రతిభ కనబరిస్తున్నారు. షాద్‌నగర్ పట్టణంలోని ఈశ్వర్ కాలనీ, అనుబంధకాలనీలకు చెందిన చిన్నారులకు మాస్టార్ శ్రీకాంత్ స్థానిక పార్కు స్థలంలో ప్రతినిత్యం కరాటే శిక్షణను అంజేస్తున్నారు. ఈసందర్భంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి చిన్నారులకు కరాటే బెల్టుల టెస్టును నిర్వహిస్తు వారిలోని ప్రతిభను వెలికి తీస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం సహితం నిర్వహించిన టెస్టులలో సుమారు 40 మంది విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రతిభ ప్రదర్శించిన చిన్నారులకు సీనియర్ కరాటే మాస్టర్ బాలరాజ్ చేతులమీదుగా బెల్టులు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు బాల రాజ్, శ్రీకాంత్, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన అడ్వకేట్ బసప్ప

## బిజెపిలోకి అడ్వకేట్ బసప్ప..!

### కేంద్ర మంత్రులు కిరణ్ రిరాజు, కిషన్‌రెడ్డి సమక్షంలో చేరిక

### సీనియర్ యువనేత చేరికతో కమలం పార్టీ నేతల్లో జోష్

**నందిగామ మార్చి 17 ప్రభాతవార్త :** ప్రముఖ సామాజిక వేత్త సీనియర్ అడ్వకేట్ మేకగూడ మాజీ ఎంపిటిసి సభ్యుడు మోముల బసప్ప ఆదివారం బిజెపిలో చేరారు. హైదరాబాద్ క్షత్రియా హోటల్లో ఆదివారం జరిగిన అడ్వకేట్స్ మీట్‌లో కేంద్ర మంత్రులు కిరణ్‌రిరాజ్ జి.కిషన్‌రెడ్డి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ భార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావుల సమక్షంలో కమలం పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. అటు సామాజిక సేవలో ఇటు రాజకీయాల్లో ప్రజాసేవకుడిగా న్యాయవాదిగా ప్రజలకు సేవలు అందిస్తున్న యువనేత బసప్ప బిజెపిలో చేరడంపట్ల ఉమ్మడి నందిగామ కొత్తూరు మండలాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జనం మెచ్చిన నచ్చిన నేతగా బలమున్న నేత బసప్ప బిజెపిలో చేరికపై కమల నాధుల్లో నూతన ఉత్తేజం నింపినట్లు అయింది.

## కారు మబ్బుల్లో బిఆర్ఎస్..!

### కాంగ్రెస్ గూటికి మరో ఇద్దరు ఎంపిటిసిలు



కాంగ్రెస్‌పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎంపిటిసిలు

**నందిగామ మార్చి 17 ప్రభాతవార్త :** జెట్ వేగంతో గత పదిఏళ్లుగా ఎదురులేకుండా ప్రయాణించిన కారు మబ్బుల్లో ప్రయాణిస్తుంది. హస్తం గాలికి కుదేలైన కారు పరిస్తితి అయోమయంగా మారడంతో కారులో ఉన్న వారు ఒక్కొక్కరుగా దిగి బతుకు జీవుడా అంటూ కాంగ్రెస్ వైపు వలసలు పరుగులు పెడుతున్నారు. ఇదే కోవలో నందిగామ మండలం నరసప్పగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ ఎంపిటిసి ఎంకిరాల కళమ్మతోపాటు ఆమె తనయుడు ఎక్కిరాల యాదగిరి గౌడ్ ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ ఉద్యమనేత కొడిచర్ల ఎంపిటిసి రవీందర్‌రెడ్డి సైతం కారుదిగి హస్తంలో చేరారు. ఇరువురు ఎంపిటిసిలకు ఎమ్మెల్యే కాండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగనరసింహులు యాదవ్ ఎంపిటిసి దేపల్లే కుమార్‌గౌడ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా అంతంగారి చిట్టి



అంతంగారి చిట్టికి నియామక పత్రం అందిస్తున్న బిజెపి నేతలు

**మొయినాబాద్, మార్చి 17 ప్రభాతవార్త:** మొయినాబాద్ మండల బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా అజీజ్‌నగర్ గ్రామానికి చెందిన అంతంగారి చిట్టిని పార్టీ నియమించింది. ఈ మేరకు ఆమెకు పార్టీ నియామక పత్రాన్ని ఆదివారం అందజేసింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మామిడి సుదర్శన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్, రాజమల్లేష్, మాధవరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## నేటి ఎస్ఎస్సి పరీక్షలకు 300 మంది విద్యార్థులు

**బంట్వారం, మార్చ్ 17 (ప్రభాతవార్త ) :** సోమవారం ంండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు మండలంలోని వివిధ పాఠశాల ంండి 300 మంది విద్యార్థులుహాజరవ న్నట్లు ఎంఈవో చంద్రప్ప ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇందులో బంట్వారం జడ్పిహెచ్‌ఎస్ండి 36 మంది విద్యార్థులు, సల్బతాపూర్ జడ్పిహెచ్ఎస్ ంండి 2 విద్యార్థులు, తొరుమామిడి జడ్పి హెచ్ఎస్(తెలుగు మీడియం) ంండి 14 మంది విద్యార్థులు, ఉర్దూ మీడియం ంండి 14 మంది విద్యార్థులు, కస్తూర్బా గురుకుల పాఠశాల ంండి 49 మంది విద్యార్థులు, తెలంగాణ మాడల్ స్కూల్ ంండి 96 మంది విద్యార్థులు, బంట్వారం రెసిడెన్సియల్ పాఠశాలుండి 82 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైతున్నారని చెప్పారు. కాగా పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణిత సమయానికన్నా 30 నిమిషాలు ముందుగ పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన తెలియజేశారు.

## తాండూరులో విచ్చల విడిగా నల్లబెల్లం విక్రయాలు

### ఎక్సైజ్ పోలీసుల దాడులతో వెలుగులోకి

### 160 కిలోల నట్టబెల్లం, 50కిలోల పటిక స్వాధీనం

**తాండూరు, మార్చి 17, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో నల్లబెల్లం విక్రయాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఎక్సైజ్ పోలీసుల దాడులతో వెలుగులోకి వచ్చాయి. శనివారం రాత్రి పట్టణంలోని గాంధీచౌక్ సమీపంలో ఓ కిరాణా షాపులో ఎక్సైజ్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించగా సుమారు 160కిలోల నల్లబెల్లం, 50 కిలోల పటిక పట్టుబడింది. ఇందుకు సంబంధించి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దెముల్ మండలం నీలిగడ్డ తండాలో శనివారం ఎక్సైజ్ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహంచగా తండాలోని మూడావత్ రాములు ఇంటి వద్ద 2.5లీటర్ల నాటు సారాను గుర్తించారు. అదేవిదంగా 50లీటర్ల బెల్లం పానకం గుర్తించి ద్వంసం చేశారు. నాటు సారా తయారీ విక్రయాలపై అధికారులు ఆరా తీయగా తాండూరు పట్టణంలోని గాంధీచౌక్ సమీపంలో తర్లపల్లి పురుషోత్తం కిరాణా షాపులో కొనుగోలు చేసినట్లు తెలిపారు. వెంటనే విజిలెన్ అధికారులు కిరాణా షాపులో దాడులు నిర్వహించగా సుమారు 160కిలోల నల్లబెల్లం, 50 కిలోల పటిక బెల్లం పట్టుబడింది. ఈ మేరకు నాటు సారా తయారీ దారుడు మూడావత్ రాములుతో పాటు కిరాణా షాపు నిర్వాహకులు తర్లపల్లి హరికృష్ణలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**కొందుర్గు, మార్చి 17, (ప్రభాతవార్త) :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశము ఎంపీపీ పోతురాజు జంగయ్య అధ్యక్షతన నేడు ఉదయం 11 గంటలకు సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ ఆంజనేయులు తెలిపారు. మండల అభివృద్ధిపై జరిగే ఈ సమావేశానికి ముఖ్యఅతి థులుగా స్థానిక ఎమ్మెల్యే కె.శంకరయ్య, జడ్పీటీసీ ఎదిరా రాగమ్మలు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నరని ఆయన వివరించారు. అన్ని శాఖల అధికా రులు తమ తమ ప్రగతి నివేదికలతో యుక్తంగా హాజరుకావాలని అలాగే మండల ప్రాధేశిక సభ్యులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## తనిఖీల్లో పోలీస్ అధికారులు



పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని చేవెళ్ళ మండలం అంతారం గ్రామ శివారులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణ, ఆర్డిఓ సాయిరాంలు

(చేవెళ్ళ – ప్రభాతవార్త)

## సిఎం దృష్టికి పొన్నాల్ చిన్న కంచ పట్టాల పంపిణీ సమస్య

### నీటి సరఫరాకు నిధులు రూ.10లక్షలు మంజూరు

### నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్



పట్టాల కోసం తోటకూర వజ్రేశ్‌యాదవ్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 17, ప్రభాతవార్త** పొన్నాల్ గ్రామ చిన్న కంచలో పట్టాల పంపిణీ సమస్య ఉందని ఈ విషయాన్ని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళతానని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ తెలిపారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని పొన్నాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను కలిసి గ్రామ పట్టాల సమస్యను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. అదే విధంగ పొన్నాల్ గ్రామంలో సంగమేశ్వర టెంపుల్, నూతన కాలనీకి వాటర్ లైన్ ఏర్పాటుకు మిషన్‌భగీరథ కింద 10లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లు వజ్రేశ్‌యాదవ్ తెలిపారు. పొన్నాల్ గ్రామానికి నిధులు మంజూరు చేయించినందుకు వజ్రేశ్‌యాదవ్‌కు పొన్నాల్ గ్రామ నాయకులు దన్యవాదాలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో గ్రామ మాజీ ఉపసర్పంచు గడ్డం రమేశ్, మాజీ ఎంపిటిసి బత్తిని సత్యనారాయణగౌడ్, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, శామీర్‌పేట మండల నాయకులు వై.నాగేశ్వర్‌గౌడ్, పొన్నాల్ గ్రామ అధ్యక్షులు నిరంజన్, రమేశ్, సత్తయ్య, బాల్‌రాజ్, సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శామీర్‌పేటలో శ్రీమల్లిఖార్జునస్వామి జాతర

**శామీర్‌పేట, మార్చి 17, ప్రభాతవార్త** శామీర్‌పేటలోని శ్రీమల్లిఖార్జునస్వామి (మల్లన్న) జాతర సోమవారం జరుగుతుందని శామీర్‌పేట పెద్ద గొల్ల యాదవ సంఘం వారు పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం 12.35గంటలకు శ్రీమల్లిఖార్జునస్వామి కల్యాణోత్సవం, 2గంటలకు అగ్ని గుండాలు, సాయంత్రం 4గంటలకు బోనాలు ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకోవాలని జాతర కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు కోరారు. అదే విధంగ మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒగ్గుకథ, ఆ తరువాత శ్రీఎల్లమ్మ, శ్రీపోచమ్మ,శ్రీసొడమ్మ, శ్రీమందపో చమ్మ, శ్రీకొండపోచమ్మ అమ్మవార్లకు బోనాలు సమర్పించే కార్యక్రమం జరుగుతుందని భక్తులు పాల్గొనాలని వారు కోరారు.

## బిజెపి గిరిజన మోర్చను బలోపేతం చేయటానికి కృషి



మాట్లాడుతున్న భట్టు నాగేశ్వర్‌రావు,పాల్గొన్న జిల్లా గిరిజనమోర్చ అధ్యక్షులు కె.సుధాకర్‌నాయక్,తదితరులు

**శామీర్‌పేట, మార్చి 17,ప్రభాతవార్త** బిజెపి గిరిజన మోర్చను మరింత బలోపేతం చేయటానికి, గిరిజన మోర్చల కమిటీలను చైనత్యం చేయటానికి కృషి జరుగుతుందని బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి,జిల్లా ఇన్‌చార్జి భట్టు నాగేశ్వర్‌రావు,మేడ్చల్ జిల్లా రూరల్ గిరిజన మోర్చ అధ్యక్షులు కె.సుధాకర్‌నాయక్‌లు పేర్కొన్నారు. ఆదివారం శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా వద్ద వారు మాట్లాడుతూ మండలాల్లో గిరిజన మోర్చా కమిటీలు లేని చోట పూర్తి చేయటం జరుగుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల బిజెపి గిరిజన మోర్చల నాయకులతో పార్టీ పరిస్థితిపై సమీక్షించుకోవటం జరిగిందన్నారు. శామీర్‌పేట, కీసర మండలాలకు కమిటీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని నిర్ణయించినట్లు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్దిని గ్రామాల తండాలలో వివరించటం జరుగుతుందన్నారు. కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర బిజెపి గిరిజనమోర్చ అధ్యక్షులు డాక్టర్ కల్యాణ్‌నాయక్‌ల ఆధ్వర్యంలో గిరిజనులను చైతన్యం చేయటానికి కృషి జరుగుతుందన్నారు. మూడవసారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి ప్రధాని నరేంద్రమోదీని మూడవసారి ప్రధాని చేయటం దిశగా ప్రతి ఒక్కరు పార్టీ నాయకులు కృషి చేయటం జరుగుతుందన్నారు. దీనిలో వారితో పాటు గిరిజన మోర్చ నాయకులు భూక్య గోపినాయక్,రామావత్ చంద్రనాయక్, హీరునాయక్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు ఆర్థిక భద్రత కల్పన: ఎంపిపి

**ఘట్‌కేసర్, మార్చి 17, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఆడపిల్లలకు ఆర్థిక భద్రత కల్పిస్తుందని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో తపాలాశాఖ అధికారుల సౌజన్యంతో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద వైఎస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో 10 సంవత్సరాలలోపు పిల్లలకు ఉచితంగా ఖాతాలు తెరిపించి లబ్దిదారులకు పాస్‌బుక్‌లను అందజేశారు. సికింద్రాబాద్ డివిజన్ తపాలా శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ బుక్యా వెంకన్న, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు పాల్గొని సుకన్య సమృద్ధి యోజన ద్వారా నమోదు చేయించిన పిల్లలకు పాస్‌బుక్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో పోస్టాఫీస్ సహాయ సూపరింటెండెంట్ బి.శ్రీనివాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, మాజీ వార్డుసభ్యులు చుక్కల రాంచందర్, బెలే సురేశ్, లబ్దిదారులు పాల్గొన్నారు.



ఎస్ఎస్‌వై పాస్‌బుక్‌ను అందజేస్తున్న దృశ్యం



విజ్ఞానశాస్త్ర ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## ఆకట్టుకున్న విజ్ఞానశాస్త్ర ప్రదర్శన

**కొత్తూర్, మార్చి 17, ప్రభాతవార్త :** ఎస్వీఆర్ స్కూల్‌లో నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ఎంతో ఆకట్టుకుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూర్ పురపాలికలోని ఎస్వీఆర్ పాఠశాలలో స్కూల్‌లో యజ మాన్యం స్కూల్ డైరెక్టర్ కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎస్.వి.ఆర్ స్కూల్‌లో చదివే చిన్నారుల చేత విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... స్కూల్‌లో చిన్నారులు నిర్వహించిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన ఎంతో ఆకట్టుకుందని ఆయన ఆనంద వ్యక్తం తెలిపారు. చిన్నారుల తెలివి తేటలను గుర్తించి వారికి సరైన మార్గాన నడిపించే ఘనత కేవలం ఆధ్యాపకులకు మాత్రమే ఉంటుంది. అలాంటిది ఎస్వీఆర్ స్కూల్‌లో విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వారికి కావాల్సిన విజ్ఞానాన్ని అందించి వారి భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న స్కూల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా చిన్నారులు కూడా భవిష్యత్తును మంచి అలవాట్లు కనబడుచుకునేందుకు తల్లిదండ్రుల సహకారం చాలా అవసరమన్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బీవీరెడ్డి, అధ్యాపకులు సీనియర్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, జె. సుదర్శన్‌గౌడ్, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, నర్సింలు, సురేందర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీటీసీ



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి

**కొత్తూర్, మార్చి 17, ప్రభాతవార్త :** కొత్తూర్ మండలంలోని కోడిచెర్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే శంకర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఎన్నో ఏళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తూ ప్రజల మమేకమైన ఏకైక వ్యక్తి ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి అని కొనియాడారు. ఇలాంటి మంచి నాయకులకు ప్రజల కోసం నిరంతరం కష్టపడి పనిచేసే వారికి సహాయ సహకార ం ఎల్లప్పుడు ఉంటాయన్నారు. కొడిచెర్ల గ్రామంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి సహకారంతో గ్రామంలో పార్టీకి మరింత బలం ఏర్పడిందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జె.సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, నరసింహ, జె.జగన్, నాయకులు తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి విగ్రహాల ప్రతిష్ట మహోత్సవం

**కొందుర్గు, మార్చి 17, (ప్రభాతవార్త) :** మండల పరిధిలోని గంగన్నగూడెం గ్రామంలో నేటి నుంచి నూతన దేవత విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈనెల 18న విఘ్నేశ్వర ఆరాధన అఖండ దీపారాధన, మాతృక పూజ అంకురార్పణ ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్టాపన, లక్ష్మీ ఘనపతి, నవగ్రహ హావణం, 19న మంటపారాధాన, మూలయంత్ర, అభిషేకాలు, యంత్ర జపాలు, రుద్ర హవణం, మహాలింగార్చన, 20న మంటపారాధన, విగ్రహ ధ్వజస్తంభ నాబిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన, సీతారామచంద్రస్వామి కళ్యాణం, బలహారణ, వేద ఆశీర్వచనం, మంగళ శాసనములు తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం బొడ్రాయికి బోనాలు నిర్వహిస్తామని తెలిపారు. పరిసర గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, భజన మండళీల సభ్యులు, భక్తులు, బందుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని గ్రామస్థులు కోరారు.

## బైకును ఢీకొన్న గుర్తు తెలియని వాహనం

### ఒకరు దుర్మరణం

**పూడూరు, మార్చి 17, ప్రభాతవార్త :** బైకును గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ఘటనలో బైకిస్టు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన వికారాబాద్‌జిల్లా పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి శికారా స్టీల్ కంపెనీవద్ద హైద్రాబాద్,బీజాపూర్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది.చెన్‌గోముల్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి కథనం ప్రకారం పరిగి మండలం సయ్యద్‌పల్లి గ్రామానికి చెందిన చాకలి మొగులయ్య (40) అనేవ్యక్తి శనివారం సాయంత్రం సుమారు 6గంటల ప్రాంతంలో తన అత్తగారివద్ద అనారోగ్యంతో ఉన్న తనభార్య అనితను చూడడానికి ఎపి 22,కె 3974 నెంబరుగల సొంతబైకుపై పూడూరు మండలం సిరిగాయపల్లి గ్రామానికి వచ్చాడు.తరువాత సుమారు రాత్రి 8గంటల ప్రాంతంలో తిరిగి పరిగికి బయలుదేరుతుండగా సోమన్‌గుర్తి సమీపంలోని శికారా స్టీల్ కంపెనీ సమీపంలోకి రాగానే గుర్తు తెలియని వాహనం అతివేఘంగావచ్చి బైకును ఢీకొట్టగా బైకుపై వెళుతున్న మొగులయ్య తలకు,కాళ్లకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు.మృతుడు మొగులయ్య అన్న సైదులు పిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## వస్త్రాలంకరణలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

**గజ్వేల్ టౌన్, మార్చి 17 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్యల కుమారుల వస్త్రాలంకరణ కార్యక్రమాన్ని ఆదివారం వైష్ణవి గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, పాలకవర్గ సభ్యులు బొగ్గుల చందు, షహనాజ్ సమీర్, తలకొక్కుల భాగ్య లక్ష్మి దుర్గాప్రసాద్, బబ్బూరి రజితగౌడ్, గంగిశెట్టి చందన రవీందర్, ఉప్పల మెట్టయ్య, గుంటుకు శిరీషరాజు, వంబాల అర్చనశివకుమార్ హాజరయ్యారు.

## రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**గజ్వేల్, మార్చి 17 (ప్రభాతవార్త):** రాష్ట్రంలో పద్మశాలి సంఘం కార్పొ రేషన్‌ను ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆదివారం పద్మశాలి సంఘం భవనం వద్ద పాలా భిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి యువజన సంఘం అధ్య క్షుడు తలకొక్కుల ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతం కోసం రేవంత్‌రెడ్డి మంచి నిర్ణయం తీసుకున్నారని, కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. పద్మశాలి సంఘం నాయకులు హనుమాండ్ల నాగరాజు నేత, యువజన సంఘం ముఖ్య సలహాదారులు గుండు మల్లేశం నేత, వడ్డేపల్లి రమేష్ నేత, గుండు చంద్రశేఖర్ నేత, బొల్లి సదానందం, సబ్బని చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## నాగర్‌కర్నూల్‌లో బిఆర్ఎస్ విజయం ఖాయం

**కడ్తాల్, మార్చి 17 ప్రభాతవార్త :** మాజీ బహుజన సమాజ్‌వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న శుభసందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కడ్తాల్ మండల నాయకులు, హైదరాబాద్ ఆయన నివాసంలో కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. కడ్తాల్ మండల జడ్పీటిసి దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, ఇతర నేతలు ప్రవీణ్‌కుమార్‌ను కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటిసి మాట్లాడుతూ వంద రోజుల కాంగ్రెస్ పరిపాలనలో, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజావిశ్వాసం కోల్పోయిందని, పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రజా సంక్షేమంపై అపారమైన అనుభవం ఉన్న నేత ప్రవీణ్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీలో చేరడం చాలా సంతోషకరమని తెలిపారు. దళితుల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసం దళితబంధు లాంటి పథకాలను ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు చేశారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని తెలిపారు. మాజీ బీఎస్పీ అధినేత ప్రవీణ్‌కుమార్ బిఆర్ఎస్‌లో చేరడం వలన కార్యకర్తలలో నూతనోత్సాహం నిండబోతుందని తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకర్గంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ కల్వకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి శ్రీనివాస్‌యాదవ్, వైస్ ఎంపిపి ఆనంద్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు లచ్చిరామ్‌నాయక్, బొప్పిడి గోపాల్, ప్రియారమేష్, మంజుల, చంద్రమౌళి, మండల రైతు సమన్వయ సమితి సభ్యులు వీరయ్య, మాజీ సర్పంచ్ నరసింహాగౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పది పరీక్షలు.. ఏర్పాట్లు పూర్తి

### మండల విద్యాధికారి హరిశ్చంద్ర

**పూడూరు, మార్చి 17, ప్రభాతవార్త :** ఈనెల 18వతేదీ సోమవారం (నేటి) నుండి జరిగే పదవతరగతి పరీక్షలు రాసేందుకు పూడూరు మండలం నుండి 653మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు మండల విద్యాధికారి హరిశ్చంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇందులో బాలురు 362 మందికాగా, బాలికలు 291మంది ఉన్నారన్నారు.వీరికి మండలంలో మన్నెగూడ,పూడూరు, చెన్‌గోముల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో పరిక్షాకేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఈ పరీక్షలకు మండలం పరిధిలోని జడ్పీహెచ్ఎస్ మన్నెగూడనుండి 38మంది,జడ్పీహెచ్ఎస్ మన్నెగూడ ఉర్దూమీడయం పాఠశాలనుండి 22 మంది విద్యార్థులు,టిఎస్ఎంఎస్ ఎన్కెపల్లినుండి 97మంది విద్యార్థులు,కెజిబివి పూడూరునుండి 52మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. జడ్పీహెచ్ఎస్ అంగడి చిట్టంపల్లినుండి 21మంది విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ పూడూరు నుండి 51మంది విద్యార్థులు,జడ్పీహెచ్ఎస్ చెన్‌గోముల్ నుండి 31మంది విద్యార్థులు,జడ్పీహెచ్ఎస్ సోమన్‌గుర్తి నుండి 26మంది విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ పెద్దఉమ్మెంతాల్‌నుండి 12మంది విద్యార్థులు, ఎంపిహెచ్ఎస్ కడ్మూరు నుండి 17మంది విద్యార్థులు,జడ్పీహెచ్ఎస్ కంకల్‌నుండి 69మంది విద్యార్థులు,జడ్పీహెచ్ఎస్ మంచన్‌పల్లినుండి13మంది విద్యార్థులు, కేశవరెడ్డి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌నుండి 189,విస్డమ్ హైస్కూల్‌నుండి 15మంది విద్యార్థులులు హాజరవుతున్నట్లు తెలిపారు.వీరికి పరీక్షా కేంద్రాలో మంచినీటితోపాటు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు.

## మతసామరస్యానికీ ప్రతీక ఇఫ్తార్ విందులు

### రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న అనిల్‌కుమార్ యాదవ్, గడ్డం శేఖర్ యాదవ్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌తోపాటు ముస్లింసోదరులు


**శంషాబాద్, మార్చి 17, ప్రభాతవార్త :** ఇఫార్ విందులు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని రాజసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ నక్కాడా గ్రామంలోని మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనిల్‌కుమార్‌తోపాటు డైరీ కార్పోరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ టిఎంఆర్ ఐఈ వైస్ చైర్మన్ మొహమ్మద్ సయిామ్ ఖురేషి అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి వారు ఉపవాస దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో శంషా బాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సంజయ్‌యాదవ్, టిపిసిసిసెల్ ఉపాధ్యక్షుడు జై నరేందర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు అశోక్ ధనుంజయ్ మొహమ్మద్ నసీరుద్దీన్ కిరణ్ యాదవ్ గుంటి ప్రవీణ్ శ్రీధర్ శంషుద్దీన్ బషీర్ స్థానిక నాయకులు గౌస్‌అలీబేగ్ తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో 15 సీట్లు అస్తగతం చేసుకుంటాం

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలోని 15 స్థానాలు కాంగ్రెస్‌పార్టీ విజయం సాధిస్తుందని రాజసభ సభ్యుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు అనిల్‌కుమార్ యాదవ్ స్పష్టంచేశారు.ఇఫ్తార్ విందులో పాల్గొన్న అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అన్నిస్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్‌పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయండి

### ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్



**కేశంపేట, మార్చి 17, ప్రభాతవార్త :** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పనిచేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం లేమామిడి ఎంపిటిసీ దిద్దేల లక్ష్మమ్మ కుమారుడు రఘుపతి ఎమ్మెల్యే కాంప్ ఆఫీసు నందు వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతాకి కృషి చేయాలని సూచించారు. ఈకార్య క్రమంలో మాజీ ఉపసర్పంచ్‌లు అబ్బి సుందరయ్య పిప్పల్ల యాదయ్య నీల పాండు నాయకులు పాల్గొన్నారు.



ఐఐటీఎం డిగ్రీ కళాశాలలో ఆన్‌లైన్ పోటీ పరీక్షను నిర్వహిస్తున్న అధ్యాపకులు

## టెక్స్‌అకాడమీ ఉచిత కంప్యూటర్ కోర్సుకు పరీక్ష

**ఘట్‌కేసర్, మార్చి 17, ప్రభాతవార్త:** డిగ్రీ విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు ఆన్‌లైన్‌లో పోటీపరీక్షను నిర్వహించారు. ఘట్‌కేసర్‌లోని ఐఐటీఎం డిగ్రీ కళాశాలలో టెక్స్‌అకాడమీ ద్వారా బిఎస్‌సీ, బికాం చదువుతున్న విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించారు. పరీక్షలో మానుక ప్రణయ్‌యాదవ్, సన్యమ్ లావణ్యలు ఎంపిక కాగా ప్రిన్సిపల్ సురంటి రవీందర్‌రెడ్డి వారిని అభినందిస్తూ విద్యార్థుల సాంకేతిక వికాసానికి కంప్యూటర్ కోర్సు ఉపకరిస్తుందన్నారు. టెక్స్‌అకాడమీ ద్వారా పలు కంపెనీల్లో ఉద్యోగాలు ప్రవేశాలు కలింపస్తామని కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్‌దాస్ తెలిపారు. వైఎస్ ప్రిన్సిపాల్ సి.రాధికారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషితో విజయాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

## నేటి నుంచి కల్కిదోన గోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



**తలకొండపల్లి , మార్చి 17, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో గల కల్కిదోన గోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 18న సోమవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు దేవాలయ పొందరీ చైర్మన్ సిద్ధాంతి పట్టాభిరామశర్మ తెలిపారు.

## దుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి

**పపన్నపేట, మార్చి 17, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్య స్నానాలు అచరించి బోనాలు సమర్పించి ఒడిబియ్యం నింపి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటీ చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఇఓ మోహన్‌రెడ్డి, సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్‌కుమార్, ప్రతాపరెడ్డి తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్ తగు ఏర్పాటుచేశారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులు శంకరశర్మ, పర్థివశర్మ, మురళీధర్ వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ నరేష్ తన ఇబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## శ్రీనల్ల పోచమ్మను దర్శించుకున్న భక్తులు

**కౌడిపల్లి, మార్చి 17, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ తాళ్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆర్చకులు శివప్ప శ్రీనల్ల పోచమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనచేశారు. అనంతరం భక్తులు డప్పుచప్పుళ్ల, శివసత్తుల విన్యాసాల మధ్య బోనాలను ఆలయం చుట్టూ ఊరేగించి, అమ్మవారికి సమర్పించి, జంతుబలి ఇచ్చి మొక్కులు తీర్చుకు న్నారు. భక్తులకు ఎలాంటి ఆసౌర్యాలు కల్గకుండా ఈఓ సిబ్బందితో కలిసి అన్ని చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి : ఎంఇవో

**కొల్చారం, మార్చి 17 ప్రభాతవార్త:** నేటి నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు కొల్చారం మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. కొల్చారం మండలంలో మొత్తం 586 మంది విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకానున్నా రని తెలిపారు. మండలంలోని 4 సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొల్చారంలో బాలుర పరీక్ష కేంద్రం, బాలికల పరీక్ష కేంద్రం, రంగంపేటలో బాలుర పరీక్ష కేంద్రం, బాలికల పరీక్ష కేంద్రాలన్న ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష సమయం ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, వైద్య సిబ్బంది, విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 18 నుండి 30వ తేదీ వరకు పరీక్షలు కొనసాగుతాయని వివరించారు.

### సొంత డబ్బులతో బోరు బావి తవ్వించిన జెడ్పీటీసీ

**శివ్వంపేట, మార్చి 17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో యాదవ సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు మల్లన్న దేవాలయం వద్ద జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త సొంత డబ్బులతో బోరు బావి త్రవ్వించడం జరిగింది. ఈ సందర్భంగా పబ్బా మహేష్‌గుప్త మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో నూతనంగా దేవాలయాలు నిర్మించడం సంతోషకరమని, ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలన్నారు. ఆలయం అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు యాదవ సంఘం సభ్యులు మహేష్‌గుప్తకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నీళ్ల కూడా పుష్కలంగా రావడంతో యాదవ సంఘం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి వీరప్పగారి శంకర్, ఉప సర్పంచి సంధ్య వెంకటస్వామి, నాయకులు ఎం.నవీన్, రాజిపేట వెంకటేష్, రామచంద్రంగౌడ్, యాదవ సంఘం సభ్యులు లింగం యాదవ్, లక్ష్మణ్‌యాదవ్, కుమార్‌యాదవ్, మధుయాదవ్, శ్రీశైలంయాదవ్, మల్లేష్ యాదవ్, సురేష్ యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 10 పరీక్షలు-ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ

**ఝరాసంగం, మార్చి 17, ప్రభాతవార్త:** ఈ నెల 18వ తేదీనుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని, అందుకు తగు ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ శ్రీనివాస్ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. పరీక్షా కేంద్రం చీఫ్‌సూపరింటిండెంట్‌గా విష్ణువర్దన్, నాగిశెట్టి, డిపార్ట్‌మెంట్ అధికారులుగా మల్లన్న, పోలా శ్రీనివాస్‌లు వ్యవహరిస్తారని ఎంఈఓ పేర్కొన్నారు.

## ఎఫ్‌డిసి చైర్మన్‌గా గిరిధర్‌రెడ్డి నియామకం

### -సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొ రేషన్ చైర్మన్‌గా జహీరాబాద్ ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా నియామకం అయిన గిరిధర్ రెడ్డి రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమీప బంధువు. రాష్ట్ర ప్రభుత్వం గిరిధర్‌రెడ్డికి చైర్మన్ పదవికి అప్పగించడం శుభపరిణామమని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గిరిధర్ రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## నాయిని యాదగిరికి సన్మానం

**గజ్వేల్ టౌన్, మార్చి 17 (ప్రభాతవార్త):** గజ్వేల్ సిటిజన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన నాయిని యాదగిరితోపాటు కార్యవర్గ సభ్యులను ఆదివా రం ఆర్యవైశ్య నాయకుడు కొమురవెల్లి సుధాకర్ శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయిని యాదగిరి సిటిజన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నిక కావడం అభినం దనీయమన్నారు. నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, నాగేందర్, దొంతుల సత్యనారాయణ పాల్గొన్నారు.

### నూతనంగా నియమితులైన

## బిసి కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం

**సిద్దిపేట రూరల్, మార్చి 17, ప్రభాతవార్త :** తెలంగాణ బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన టిపిసిసి ఓబీసీ సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను హైదారాబాద్‌లో ఆదివారం డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డా॥ లక్కరసు సూర్యచంద్రవర్మ శాలువాతో ఘనంగా సత్కరించారు. బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా నూతి శ్రీకాంత్‌గౌడ్‌ను నియమించడం యువతను రాజకీయ ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. శ్రీకాంత్‌గౌడ్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గరిపల్లి వెంకటి, బంక చిరంజీవి యాదవ్, మిద్దె ప్రసాద్, మోతే కుమార్, దిలీప్ ఉన్నారు.

## నూతన వధువులకు పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, మార్చి 17 ప్రభాతవార్త:** మండలంలో ముగ్గురు నూతన వధువులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీరారెడ్డి పుస్తెలు, మెట్టెలు అందజేశారు. రఘువీరారెడ్డి సహకారంతో కిష్టాపూర్ గ్రామానికి చెందిన నెల్లి బాలమణి, మల్లేశం దంపతుల కుమార్తె కీర్తన వివాహానికి, అప్పాజిపల్లి గ్రామానికి చెందిన చింతల అనిత, నర్సింలు దంపతుల కుమార్తె వర్షిత వివాహానికి, ఎనగండ్ల గ్రామానికి చెందిన కీశే॥ చాకలి ఏషోబు, స్వరూప దంపతుల కుమార్తె అనితల వివాహానికి పుస్తెలు, మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాతూరి దయాకర్‌గౌడ్, ఉపాధ్య క్షులు వడ్ల చంద్రశేఖర్, బూత్ అధ్యక్షులు శేఖర్‌యాదవ్, రంగాగౌడ్, లింగం, శివ, సత్యం, బాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెలు బహూకరణ

**శివ్వంపేట, మార్చి17 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఏదుల్లాపూర్ గ్రామానికి చెందిన ఒసికె బాలనర్సయ్య, సుగుణ దంపతుల కుమారుడు యాదగిరి వివాహానికి ప్రముఖ వ్యాపారవేత్త కల్లూరి కీర్తన హనుమంతరావు తండ్రి కల్లూరి ముత్యాలుపటేల్, రాణమ్మ దంపతులు ఆదివారం పుస్తెలు, మెట్టెలు వివాహం జరిగే కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఇది వరకు కూడా చాలా మందికి పుస్తె మెట్టెలు అందజేసిన విషయాన్ని ముత్యాలు పటేల్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా పేదింటి కుటుంబానికి చెందిన గొసికె నర్సయ్య, సుగణ దపంతులు కల్లూరి ముత్యాలు పటేల్ కుటుంబానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందజేత

**గుమ్మడిదల, మార్చి17 ప్రభాతవార్త:** విద్యార్థులు పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి మండలాన్ని జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని గుమ్మడిదల మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని గ్రామాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్టా నర్సింగరావు ఆధ్వర్యంలో తన సొంత నిధులు వెచ్చించి ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని పదవ తరగతి పరీక్ష రాయనున్న విద్యార్థులకు పరీక్ష మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా ర్థులు పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అలాగే ఫలితాల్లో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీ సీలు నాగేందర్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, సీనియర్ నాయకులు జయంశంకర్‌గౌడ్, ప్రతాప్‌రెడ్డి, వీరారెడ్డి, తులసీదాస్, శంకర్ యాదవ్, మహిపాల్‌రెడ్డి, మేకల యాదగిరి, ఆకుల ఆంజనేయులు, సుధాకర్, మల్లేష్ పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

**బెజ్జంకి, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన తూముల బాలయ్య ఇటీవల మృతి చెందగా ఆదివారం ఆయన జ్ఞాపకార్థం కుమారుడు రమేష్‌యాదవ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో బిజెపినాయకులు బామాండ్ల బాబు, కొమిరె నరేష్, పోలింగ్ బూతు అధ్యక్షులు జంపల్లి శ్రీకాంత్, కల్లేపెల్లి శ్రీశేత్, గ్రామ యువకులు కోమిరే సురేష్, తడ్కపల్లి శ్రీపాత్, తూముల శ్రావణ్‌కుమార్, దొరగొండ్ల అక్షయ్ కుమార్, విశ్వనాథం, రవీంద్రచారీ, భూనద్రి, లక్ష్మణ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన

**తొగుట, మార్చి 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వెంకట్రావుపేటలో విశ్వ హాస్పిటల్ సిద్దిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. వెంకట్రావ్‌పేట గ్రామంతో పాటు మంతూరు,జప్తిలింగారెడ్డిపల్లి, లింగాపూర్, యల్‌బంజరుపల్లి, రాంపూర్, చందాపూర్ గ్రామాల ప్రజలు వైద్యశిబిరానికి తరలివచ్చి చికిత్సలు చేయించు కున్నారు. 800 మందికి వైద్యులు చికిత్సలు చేశారు. రోగులకు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పలువురిని మెరుగైన వైద్యం కోసం వివిధ అసుపత్రులకు రెఫర్ చేశారు. మిత్ర వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. భవిష్యత్‌లో మరిన్ని మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

## సొంత గూటికి బిఆర్ఎస్ నేతలు

### -కండువాలు కప్పి స్వాగతించిన మాజీ ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, మార్చి 17, ప్రభాతవార్త:** శనివారం బిజెపి ఎంపి అభ్యర్థి బిబి పాటిల్ సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరిన మండలంలోని మోర్గి గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఆదివారం నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. గ్రామానికి చెందిన నందుపాటిల్, మాజీ సర్పంచ్ రవీందర్‌తో పాటు పలు వురు బిఆర్ఎస్ గూటికి చేరుకోవడంతో మాజీ ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మైత్రి పండరి, నాయకులు రవీందర్ నాయక్, జగప్ప, ప్రహ్లద్ ఉన్నారు.

## పీఎంపీ, ఆర్ఎంపీ వైద్యుల సంఘం మండల కార్యవర్గం

**కొల్చారం, మార్చి17 ప్రభాతవార్త:**

పీఎంపీ, ఆర్ఎంపీ వైద్యుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆ సంఘం కొల్చారం మండల అధ్యక్షులు చింతల యాదగిరి అన్నారు. ఆదివారం కొల్చారం గ్రామంలో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చింతల యాదగిరి, ఉపాధ్యక్షులుగా చౌదరి రాము, కార్యదర్శిగా స్వామిగౌడ్, కోశాధికారి గంగాధర్, సహాయ కార్యదర్శి లక్ష్మణ్‌లను ఎన్నుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంత వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన యాదగిరి తెలిపారు. నన్ను ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైనందుకు పీఎంపీ, ఆర్ఎంపీ వైద్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికన్న అధ్యక్షులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## బిజెపి బూత్ కమిటీల సమావేశం

**మర్కుక్, మార్చి 17 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని కాశిరెడ్డిపల్లి, దామరకుంట గ్రామాల్లో ఆదివారం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందని, వారందరికి మండల కమిటీ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో బూత్ కమిటీలను వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు రమేష్, నాయకులు పాల్గొన్నారు.

### 2030 నాటికి 2 ట్రిలియన్ డాలర్ల ఎగుమతి లక్ష్యంతో భారత్

ఈ కామర్స్ అండ్ ఆర్థికాభివృద్దిని పెంచడంలో వాణిజ్యాన్ని విస్తరించడంలో దాని పాత్ర కారణంగా ఏపిఏసి ప్రాంతం 2022లో 2.9 ట్రిలియన్ల డాలర్ల మార్కెట్ విలువ నుంచి 2030 నాటికి 6.146 ట్రిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది.